# VISAKHAPATNAM APARTMENT

# RESIDENTS WELFARE ASSOCIATION (VARWA)

# & NIVAS

---

## News Bulletin – 4

**విశాఖపట్నం** **తేది : 20.08.2021**

---

## ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టిన వైసీపీ కార్పొరేటర్లు

ఆగష్టు 7 వ తేదీన జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రజాభిప్రాయాన్ని పెడ చెవిన పెట్టి ఆస్తి పన్ను పెంపుదలకు ఆమోద ముద్ర వేసింది జీవీఎంసీ కౌన్సిల్. ప్రతి పక్ష కార్పొరేటర్లందరూ ఈ పెంపుదలను వ్యతిరేకించినప్పటికీ, అధికార పక్ష వైసీపీ కార్పొరేటర్లు ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయం రావడంలో కీలక పాత్ర పోషించారు. ప్రజాభిప్రాయానికి పాతర వేశారు.

జూన్ 3 జీవీఎంసీ కమీషనర్ ఆస్తి పన్ను పెంపు నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా 9297 అభ్యంతరాలు జీవీఎంసీ కి అందాయి. వీటిలో లిస్టులు, అసోసియేషన్లు కూడా వున్నాయి. వాటిని విడిగా లెక్కిస్తే అభ్యంతరం తెలిపిన వారు పెరుగుతారు. కరోనా, కర్ఫ్యూ లను అధిగమించి 9297 మంది అభ్యంతరాలను తెలియ జెయ్యడం చాలా గొప్ప విషయం. నగర ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న దాడితో ఆస్తి పన్ను కొన్ని రెట్లు పెరుగుతుందని అర్థం చేసుకొని ఇంతపెద్ద ఎత్తున తమ అభ్యంతరాలను తెలిపారు.

అభ్యంతరాలను తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున GVMC కూడా ప్రయత్నించింది. సచివాలయాలలో తీసుకోలేదు, జోనల్ ఆఫీసులు, మెయిన్ ఆఫీసుల్లో అక్నాలడ్జ్మెంట్ రశీదులు ఇవ్వలేదు, టపాల్స్ డిపార్ట్మెంట్ లో తిరస్కరించారు, ఆన్లైన్ అడ్రెస్సు ప్రకటించలేదు. జులై 04 దాటి సమయాన్ని పొడిగించమని వార్వా , నివాస్, లాయర్స్ సంఘం, పీపుల్ ఫర్ ఇండియా ఫోరమ్ తదితర సంఘాలు చేసిన విజ్ఞప్తి కి జీవీఎంసీ స్పందించ లేదు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలు తమ అభ్యంతరాలను తెలిపారు.

మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇవే అంశాలపై చేంజ్ డాట్ ఆర్గ్ లో రెండు పిటిషన్లు

పెడితే ఆ పిటిషన్లపై 6000 మందికి పైగా సైన్ చేశారు.

ఆస్తి పన్ను చట్ట సవరణలను , పెంపుదలను వ్యతిరేకిస్తూ, ఆస్తి పన్ను నోటిఫికేషన్ రద్దు చెయ్యాలని కోరుతూ వార్వా నివాస్ పిలుపు నిచ్చిన సంతకాల సేకరణలో సిటీ లో చాలా మంది సంతకాలు చేస్తున్నారు. సమయాభావం వలన వాటన్నింటిని సమీకరించి మేయర్ గారికి సమర్పించడం సాధ్యం కాలేదు. వీటిలో కొన్ని, అనగా 5000 సంతకాలతో మెమొరాండం ను వార్వా నివాస్ ప్రతినిధి వర్గం ఆగష్టు 06 వ తేదీన మేయర్ గారికి సమర్పించింది.

ఈ నోటిఫికేషన్ రద్దు చెయ్యాలని కోరుతూ నగర వ్యాప్తంగా వార్వా నివాస్ అనేక నిరసన ప్రదర్సనలు నిర్వహించారు, ధర్నాలు, పాదయాత్రలు నిర్వహించారు. సభలు, సమావేశాలు నిర్వహించారు. వెబినార్లు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు.

వార్వా నివాస్ ప్రతినిధులు సిటీలోని వారి వారి వార్డుల్లో దాదాపు 40 మంది కార్పొరేటర్లను వారి ఇళ్ల వద్ద, ఆఫీస్ ల వద్ద కలుసుకొని ఆస్తి పన్ను పెంపు వ్యతిరేకించాలని వినతి పత్రాలు ఇచ్చి వేడుకున్నారు.

వాయిస్ అఫ్ గాజువాక వార్షిక సమావేశం లో 8 మంది కార్పొరేటర్లు, MLA T నాగిరెడ్డి గారి సమక్షంలో మేయర్ గారికి గాజువాక నివాసులు, వార్వా నివాస్ ప్రధాన కార్యదర్శులు ఆస్తి పన్ను నోటిఫికేషన్ రద్దు చెయ్యాలని కోరారు. కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు, వివిధ రాజకియ పార్టీల వారు కూడా నిరసన ప్రదర్శన లు చేశారు

విశాఖ ప్రజలు ఇంత విస్తృతంగా వెలిబుచ్చిన అభిప్రాయాలకు, అభ్యంతరాలకు విలువనిచ్చి, GVMC కౌన్సిల్ లో పూర్తి స్థాయిలో చర్చ జరిపి ఆస్తి పన్ను పద్ధతి మార్పులను, పెంపుదలను తిరస్కరిస్తారని వార్వా నివాస్ మరియు ప్రజలు భావించారు.

ఆగష్టు 07 న జరిగిన ప్రత్యేక సమావేశం నాడు నగరం లో జీవీఎంసీ వద్ద మరియు అనేక చోట్ల వార్వా నివాస్ సంఘాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించి ప్రజాభిప్రాయాన్ని మన్నించాలని జీవీఎంసీ ని డిమాండ్ చేసారు. సిపిఎం, సిపిఐ, తెలుగు దేశం, జనసేన జీవీఎంసీ ని ముట్టడి చేశారు. బయట యుద్ధ వాతావరణం తలపిస్తుంటే, లోపల ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్లందరూ ఆస్తి పన్ను బిల్లును వ్యతిరేకించారు. ప్రతి పక్ష పార్టీల సభ్యులంతా తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్న తరుణంలో వైసీపీ కార్పొరేటర్లు అందరూ ఏకమై ఆస్తి పన్ను బిల్లును ఆమోదించారు. ప్రజల ఆశలకు పాతర ఏశారు.

నగరం లోని ప్రజల నుండి తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు, అభిప్రాయాలు, సూచనలు వ్యక్తమయినప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా GVMC కౌన్సిల్ ఆస్తి పన్ను బిల్లు ఆమోదించడం దురదృష్టకరం. YCP కార్పొరేటర్లు వారికి ఓటేసి గెలిపించిన ప్రజల శ్రేయస్సు కంటే అధిష్టానం ఆదేశాలకే ఎక్కువగా ప్రాధాన్యత నివ్వడం వలన ఈ దుష్పరిణామం సంభవించింది. కౌన్సిల్ లో వారికి పూర్తి మెజారిటీ ఉండడం వల్లనే ఇలా జరిగింది. దీని ప్రభావం ప్రజలపై చాలా ఎక్కువగా పడుతుంది. ఆ విషయాన్ని నోటీసులు అందుకున్న తర్వాత ప్రజలు గుర్తిస్తారు. ఏమయినప్పటికీ, ఆస్తి పన్ను

పెంపు, మార్పులపై ఇతర సంఘాల ను కలుపుకొని విశాల ఐక్యతతో వార్వా నివాస్ ప్రచార పోరాటాలు ప్రజల మధ్య మరియు న్యాయస్థానాల్లో కూడా కొనసాగిస్తుంది.

## ఆస్తి పన్ను మార్పు, చెత్తపై యూజర్ చార్జీలపై వార్వా నివాస్ కృషి

ఆస్తి పన్ను నోటిఫికేషన్ జూన్ 3 వ తేదీన జారీ చెయ్యడానికి ముందుగానే వార్వా నివాస్ ఈ సమస్యపై పోరాటాన్ని ప్రారంభించాయి. మార్చ్ 29 న కొత్తగా ఎన్నికయిన మేయర్ గారిని కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. తొందరగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అత్యంత ప్రమాదకరమైన ఆస్తి పన్ను పద్ధతి మార్పుని తిరస్కరించాలని కోరారు. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ ఫ్లోర్ లీడర్ అయిన శ్రీ పీలా శ్రీనివాస్ రావు గారికి కూడా ఇదే డిమాండ్ తో వినతి పత్రం అందించారు.

నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వార్వా, నివాస్ లు దాన్ని వ్యతిరేకిస్తూ ప్రకటన చేశారు.

ఒక పక్క కరోనా రెండవ దశ తీవ్రంగా ఉన్నప్పటికీ, పట్టణ ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేస్తున్న దాడిని వివరిస్తూ సిటీ వ్యాప్తంగా సమావేశాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కరోనా మరియు ఇతర కారణాల చేత జీవీఎంసీ ఆఫీస్ కు రాలేని వారు ఆన్లైన్ లో తమ అభ్యంతరాలను పంపించడానికి జీవీఎంసీ కమీషనర్ మెయిల్ చిరునామా ను నోటిఫికేషన్ లో ఇవ్వలేదు. 78 వ వార్డు కార్పొరేటర్ బి గంగారావు గారి సహాయం తో ఆ చిరునామాను సంపాదించి ప్రజలకు తెలియజేశాము. జూన్ 29 న జీవీఎంసీ వద్ద వార్వా నివాస్ ధర్నా నిర్వహించారు.

ప్రజలను చైతన్యపరచడానికి వ్యవధి తక్కువగా ఉన్నందున జూన్ 27 న ఆన్లైన్ వెబినార్ నిర్వహించారు. పీపుల్ ఫర్ ఇండియా ఫోరమ్ చొరవతో జులై 02 వ తేదీన రెండవ వెబినార్ కూడా నిర్వహించారు. ఈ వెబినార్లకు ప్రముఖ వ్యక్తులను, సిటీ నలు మూలలా అపార్ట్మెంట్స్, కాలనీ లలో పని చేస్తున్న నాయకులను, కార్మిక సంఘాల నాయకులను, APFERWAS నాయకులను, IT పారిశ్రామిక వేత్తలను, వ్యాపార సంఘాలను, లాయర్ల సంఘాలను ఆహ్వానించారు. ప్రజలు మహమ్మారి రెండవ దశ వలన అనేక బాధలకు గురవుతున్నారని దేశంలో చాల ప్రభుత్వాలు పన్నులను కొంత కాలం నిలిపి వెయ్యడం గానీ, రాయితీలు ఇవ్వడం గానీ చేస్తున్నాయి. అదే సమయంలో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ఆస్తి పన్ను పద్ధతి మార్చి విపరీతంగా భారాలు మోపడం అన్యాయమని, ఇది రాజ్యాంగ విరుద్ధం మరియు అసంబద్ధమని వార్వా నివాస్ సంయుక్తంగా నిర్వహించిన వెబినార్ లో వక్తలు అన్నారు.

వాయిస్ అఫ్ గాజువాక వార్షికోత్సవంలో పాల్గొని మేయర్ గారికి, MLC T నాగి రెడ్డి గారికి, 8 మంది కార్పొరేటర్లకు ఆస్తి పన్ను,

చెత్త చార్జీలపై విజ్ఞప్తి చేశారు. జులై 29 న VCCI వారి కాన్ఫరెన్స్ హాల్ లో APFERWAS, VCCI మరియు కాలనీ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

మద్దిలపాలెంలో అపార్ట్మెంట్స్ లో కొన్ని సమావేశాలు, సీతమ్మధార లోని అల్లూరి సీతారామ రాజు విగ్రహం వద్ద, Dr. VS కృష్ణ కాలేజీ వద్ద, ఎంవీపీ కాలనీ లోని రైతు బజార్ వద్ద, చిన్న వాల్తేర్ లోను, కళాభారతి వద్ద, BS లే అవుట్ వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సీతమ్మధార రైతు బజార్ వద్ద ఫ్లెక్సీ పై సంతకాల సేకరణ చేశారు.

అక్కయ్యపాలెం లోని రైతు బజార్ వద్ద నిరసన ప్రదర్శన, సీతంపేట లో పాద యాత్ర , 80' రోడ్ జంక్షన్ లో ఫ్లెక్సీ పై సంతకాల సేకరణ నిర్వహించారు.

కంచరపాలెం ప్రాంతంలో పాద యాత్ర, మాధవధారలో నిరసన ప్రదర్శన, జ్ఞానాపురం లో ధర్నా నిర్వహించారు.

వాయిస్ అఫ్ గాజువాక వార్షికోత్సవం తో బాటు గాజువాకలోని అక్కిరెడ్డిపాలెం వద్ద, సమైక్య అపార్ట్మెంట్స్ వద్ద నిరసన ప్రదర్శనలు, జోనల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు.

పెందుర్తిలోని కృష్ణ రాయ పురం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వేపగుంట జోనల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు.

గోపాలపట్నం లోని కాకాని నగర్ లో సదస్సు, పాద యాత్ర నిర్వహించారు. రైతు బజార్ వద్ద సంతకాల సేకరణ నిర్వహించారు. జోనల్ ఆఫీస్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.

మధురవాడ లోని హరిత అపార్ట్మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీ లో సమావేశం, జోనల్ ఆఫీస్ వద్ద ధర్నా, రైతు బజార్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.

అనకాపల్లి లో అపార్టుమెంట్లతో సమావేశం నిర్వహించారు. బహిరంగ సమావేశం నిర్వహించి సంతకాల సేకరణ చేసి అసిస్టెంట్ కమీషనర్ కి అంద జేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం ద్వారా కూడా నిరసన ప్రదర్శన నిర్వహించారు.

# నేను సైతం ...

మహాకవి శ్రీశ్రీ స్వాతంత్ర్యదిన మహాసంకల్పంలో....

**అతణ్ణి జాగ్రత్తగా చూడండి**

**స్వతంత్ర భారత పౌరుడు**

**అతని బాధ్యత వహిస్తామని**

**అందరూ హామీ ఇవ్వండి**

**అతని యోగ క్షేమాలకు**

**అంతా పూచీ పడండి**

**అతికించండి మళ్ళీ**

**ఇదీ శ్రీశ్రీ కలం నుండి జాలువారిన జాతి సంకల్పం.**

జాతి జనుల సంకల్ప సాధన కోసం భారతరత్న డా. BR అంబేద్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రపంచ ప్రజలు ప్రశంసించిన భారత

అందుకే రాజ్యం ఫెడరల్ స్వభావంతో, లౌకిక తత్వానికి కట్టుబడి ఉండాలని నిర్దేశించింది. ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం, పత్రికా స్వాతంత్రం ప్రసాదించింది. తరతరాల నుండి ఆర్థికంగా, సామాజికంగా పీడనకు గురయిన వర్గాలకు అసమానతలు, అవిద్య, వెనుక బాటు తనం నుండి విముక్తి చెయ్యాలని ఆదేశిక సూత్రాల్లో పేర్కొంది.

కానీ, దేశ విభజన సమయంలో జరిగిన మత మారణ కాండలో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. దీనితో చలించిపోయి, 'ఈశ్వర్ అల్లా తేరే నామ్, సబ్కో సన్మది దే భగవాన్' అని మతసామరస్యం కోసం మహాత్మా గాంధీజీ అవిశ్రాంతంగా పోరాడారు. చివరకు మతోన్మాదుల చేతిలో బలయి పోయారు. ఇప్పటికి దేశంలో అనేక చోట్ల అమాయక ప్రజలు అగ్ర కులాల దాడులకు మతోన్మాద దాడులకు గురవడం, ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే పరిణామాలు. కుల మత

**అతని ముఖానికి నవ్వు...**

రాజ్యాంగం భారత దేశాన్ని ఒక ఫెడరల్ వ్యవస్థ గా ఉండాలని, భిన్న జాతులు, భిన్నమతాలు, భిన్న సంస్కృతుల సంగమం గా పరిఢవిల్లాలని ఆశించింది.

ప్రాంతాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యత కోసం కృషి చేసి దేశ సమైక్యత సమగ్రత లను పరిరక్షించు కోవాలి.

ఫెడరల్ స్వభావంలో భాగంగా కేంద్ర రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు అధికారాలు, విధులు, హక్కులను రాజ్యాంగం నిర్దేశించింది. రాష్ట్రాలు, స్థానిక సంస్థలు ఎవరికి వారు పాలించుకొనే వీలుండేలా రూప కల్పన చేశారు. కానీ, ఇటీవల జరుగుతున్న పరిణామాలు ఫెడరల్ స్వభావానికి తూట్లు పొడుస్తున్నాయి. రాష్ట్రాల పరిధి లోని వ్యయసాయం, విద్య వంటి రంగాల్లో సమూల మార్పులు చేసి కేంద్రం వాటిని పూర్తిగా హస్తగతం చేసుకుంది. నూతన విద్యా విధానంతో కేంద్రం విద్యను పేద వాడి నుండి దూరం చేస్తోంది. అదే విధానాన్ని ఆంధ్ర ప్రదేశ్ లో కూడా అందరి కంటే ముందుగా అమలు చెయ్యడం ఆందోళన కలిగిస్తోంది. వ్యయసాయ రంగంలో సంస్కరణల పేరుతో రైతుకి కనీస మద్దతు ధరకు గ్యారంటీ

లేకుండా చెయ్యడం, వ్యయసాయన్ని కార్పొరేట్ల పరం చెయ్యడం ప్రమాదకరం. లేబర్ కోడ్ ద్వారా కార్మికుల కనీస హక్కుల్ని కాలరాయడం, ప్రజల ఆస్తి అయిన ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం, విదేశీ శక్తులకు ధారాదత్తం చెయ్యడం ..... తదితర వినాశకర విధానాల వలన శ్రీశ్రీ హెచ్చరించిన స్వతంత్ర భారత పౌరుడి ముఖం పై చిరునవ్వు మాయం అవుతున్నది.

స్థానిక పన్నులు, సదుపాయాలు, సేవలు స్థానిక సంస్థల పరిధి లోనివి. కానీ, పట్టణ సంస్కరణల పేరుతొ స్థానిక పన్నులు, సేవలు ఎలా ఉండాలో ఇప్పడు కేంద్రమే నిర్ణయిస్తుంది. అప్పల అనుమతి కోసం షరతులు విధించి, పట్టణ సంస్కరణలను , విద్యుత్ డిస్కామ్ ల ప్రైవేటీకరణను మనపై రుద్దుతోంది. అప్పల అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వ షరతులను ఆమోదించి, రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను సవరించి పట్టణ ప్రజలపై భారాలను పెంచుతున్నది. ఈ రూట్లో వచ్చినవే ఆస్తి విలువపై ఆస్తి పన్ను, పౌర సేవలపై యూజర్ చార్జీలు.

కేంద్ర ప్రభుత్వ షరతుల గురించి స్థానిక బీజేపీ కార్యకర్తలు మాటాడరు, కానీ ఇంటి పన్నుల పెంపును వ్యతిరేకిస్తున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం మనపై వేసిన పన్నులు మరియు యూజర్ చార్జీలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై వైసీపీ కార్యకర్తలు మాటాడరు. కానీ, పన్నులు భరించ లేని స్థాయిలో ఉన్నాయని బాధను వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీ కి చెందినప్పటికీ పన్నుల భారం భరించలేని స్థితిలో పేద మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారు.

వారి ముఖంలో నవ్వు మాయం అవుతున్నది. మన గోడు వినిపించుకునే నాధుడు లేడనే నిరాశ పెరుగుతున్నది.

కానీ, నిరాశా నిస్పృహలకు లోనయితే భవిషత్తు శూన్యం. ఇలాంటి సమయంలోనే మన పోరాట సామర్ధ్యాన్ని పెంచుకోవాలి. మన సమస్యలపై విశాల ఐక్యతతో పోరాడి విజయం సాధించుకోవాలి.

మహా ప్రస్థానం లో శ్రీ శ్రీ చెప్పిన

'నేను సైతం

భువన భవనపు

బావుటానై పైకి లేస్తాను'

అంటూ పైకి లేవాలి.

At Rythu Bazaar, Akkayyapalem



At Alluri Sitarama Raju Statue, Seethammadhara




At Rythu Bazaar, MVP Colony



At Rythu Bazaar, MVP Colony





At Rythu Bazaar, Akkayyapalem




At Madhavadhara




At Madhavadhara



**At Simhachalam**



**At Simhachalam**



**At Dr VS Krishna College, Maddilapalem**



**At Prince Apartments, Shivajipalem**



**At Sree Complex, Near Venkojipalem Petrol Bunk**




**7$^{th}$ Zone Meeting, Anakapalli**



**7$^{th}$ Zone meeting, Anakapalli**








At Mytri Residency, TPT Colony, Seethammadhara




Dharna at Gajuwaka Zonal Office













Submission of a Memorandum to the Asst Zonal Commissioner, Anakapalli




Dharna at GVMC,



Dharna at GVMC Gandhi Statue opposing the decision of the GVMC Council hiking the User charges on Garbage collection



7th Ward Corporator Smt P Mangamma




Dharna at Gnanapuram




14th Ward Corporator Sri K Anil Kumar Raju



9th Ward Corporator Smt K Ratna Swati



15th Ward Corporator Smt Appari Sreevidya



25th Ward Sri Saripalli Govindu



16th Ward Corporator Smt Molli Lakshmi



22nd Ward Corporator Sri P  Murty Yadav



26th Ward Corporator



42nd Ward Smt A Keelavathi



44th Ward Sri Banam Sreenivas Rao



50th Ward Corporator Sri V Prasad



51st Ward Corporator Sri R Venkata rao



95th Ward Sri Mummana Demudu



97th Ward Corporator Smt S Vasantha



96th Ward Corporator and Floor Leader of TDP Sri Peela Sreenivas Rao




90th Ward Corporator Sri Bommidi Ramana



Flexi Signature Campaign at Rythu Bazaar, Seethammadhara







**Flexi Signature Campaign at 80' Road Junction, Akkayyapalem.**



**Meeting at Jagannadhapuram, Akkayyapalem**




**MLA Sri T Nagi Reddy at the anniversary of Voice of Gajuwaka**




**Hon'ble Mayor Smt G Hari Venkata Kumari at the anniversary of Voice of Gajuwaka**



**Round Table meeting at Vizag Chamber of Commerce and Industry (VCCI)**









www.visalaandhra.com

విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23

అక్షరాక్షరం అభ్యుదయం

## ఆస్తి విలువ ఆధారంగా పన్నులు పెను భారమే !



విశాలాంధ్ర,పెందుర్తి :ఆస్తి విలువ ఆధారంగా పన్నులు వేయడం వినియోగదారులకు పెను భారమేనని వార్వ నివాస్ ప్రధాన కార్యదర్శి గణేష్ అన్నారు. కృష్ణ రాయపురం సామాజిక భవనంలో ఎన్ఏడి కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.టి.మూర్తి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎవరితోనూ,చర్చించకుండా ఆస్తి విలువ ఆధారంగా పన్నులు పెంచడం దారుణమన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణను కలిసి ఈ విషయాన్ని అడగ్గా 15 శాతం మాత్రమే పెంచామన్నారని, కానీ వాస్తవ లెక్కల్లో అది నిజం కాదని పేర్కొన్నారు. నివాస, నివాసేత ర, గృహాలకు ఏవిధంగా పెంచారో ఉదాహరణలతో వివరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణ మూర్తి మాట్లాడుతూ మార్చిలో కమిషనర్ ను కలిసి ఈ విషయంపై కౌన్సిల్ లో చర్చించాలని వినతిపత్రం అందజేశామని చెప్పారు. అద్దె ఆధారంగా పన్నులు పెంచాలి తప్ప, ఆస్తులు ఆధారంగా పన్నులు పెంచ కూడదని ఈ విషయంపై అందరూ కూడా రానున్న రోజుల్లో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్వా జోన్ కార్యదర్శి ప్రభాకర్, సూర్య ప్రకాష్ కేరి, చి.హెచ్. అప్పారావు, డి. ఎన్. మూర్తి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**Meeting at Krishnarayapuram, Pendurti zone.**



**Padayatra in Viman Nagar**




**Meeting at Kakani Nagar**

**Leadership of VARWA and Nivas met the Hon'ble Mayor at her residence and submitted a memorandum with 5000 signatures.**









24 Hour fasting by B Ganga Rao opposing property tax changes and hike








Protest at 84th Ward , Anakapalli and submission of a memorandum to officials



Meeting in Anakapalli



Audience in Anakapalli meeting

Memoranda submitted to 80th and 81st Ward Corporators in Anakapalli





VARWA Nivas delegation from Pendurti Zone submitted memorandum to 94th Ward Corporator Sri B Sreenivas Rao. They have also submitted memorandum to sri Raparthi Kanna, 93rd Ward Corporator.





Rajeev Nagar VUDA Colony Welfare Association submitted memorandum to the Corporator of 86th Ward.